

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 29.0 । కనిష్ఠం : 23.0

కొనసాగుతున్న జల విద్యుత్ ఉత్పత్తి

ఆత్మకూరు ,సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఎగువ నుంచి భారీగా వరద వస్తున్న కారణంగా ఎగువ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో నిరంతరాయంగా జల విద్యుత్ ఉత్పత్తిని కొన సాగిస్తున్నట్లు జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఎస్ఈ శ్రీధర్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన 24 గంటల్లో ఎగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో 6 యూనిట్‌లను ప్రారంభించి 3.157 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేపట్టగా ఇప్పటి వరకు 352.205 మిలియన్ యూనిట్లను చేపట్టినట్లు తెలిపారు. కృష్ణానది ద్వారా రెండు టీఎంసీలకు పైగా వరద విడుదలవుతున్న కారణం గా దిగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో ఉత్పత్తిని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. అయితే ఇప్పటి వరకు 370.862 మిలియన్ యూనిట్లను చేపట్టినట్లు ఆయన తెలిపారు. మరో రెండు రోజుల పాటు వరద ఇలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపారు.

భార్య మందలించిందని.. భర్త ఆత్మహత్య

7

ఆలస్యంతో ఆగం

- అధికారులు, సొసైటీ మధ్య వివాదంతో చేప పిల్లల పంపిణీలో జాప్యం
- గణనీయంగా తగ్గనున్న దిగుబడి



నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అధికారులు, మత్స్య సహకార సంఘం మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇరువురు భేషజాలకు పోతుండడంతో మత్స్య కారులకు పస్తులు తప్పేలా లేవు. రాష్ట్ర వ్యాప్తం గా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం. చెరువుల్లో వదలాల్సిన చేపపిల్లల సంఖ్య వాటి పరిమాణంపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో అధికార పార్టీ, ప్రతిపక్షాల మధ్యనే కాకుండా మత్స్యశాఖకు చెందిన ఉన్నతాధికారు లు, సొసైటీల మధ్య కూడా గొడవలు జరిగి పెద్ద ఎత్తున దుమారం రేగిన విషయం తెలిసిం దే. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నాగర్‌కర్నూల్ జిల్లాలో కొందరు సొసైటీ సభ్యు లు కోర్టుల దాకా వెళ్లడం కొత్తగా సొసైటీ సభ్య త్వాలను ఇవ్వడం విషయంలో జరిగిన కొట్లాట విస్మయానికి గురి చేసింది.

వానాకాలం ముగుస్తోంది..

జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకు ర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకంలో భాగంగా దాదాపు నాలుగు టీఎంసీల సామర్థ్యం కలిగిన ఎల్లూరు, సింగోటం శ్రీవారి సముద్రం, జొన్నలబొగుడ, గుడిపల్లిగట్టు రిజర్వాయర్లు ఉన్నాయి. వీటితో పాటు జిల్లాలో భీమా సముద్రం, పాలెం పెంటో ని చెరువు, నాగర్‌కర్నూల్ కేసరి సముద్రంతో పాటు 1,053 చెరువులు, కుంటలు ఉన్నాయి. ప్రతీ ఏటా జూన్ నుంచి ఆగస్టు లోపల దాదాపు 2కోట్ల 58లక్షల వరకు చేపపిల్లలను వదలాల్సి ఉంది. ఈ ప్రక్రియ అంతా జూన్ నుంచి ఆగస్టు మాసం వరకు ముగియాల్సి ఉండగా క్షేత్రస్థాయి లో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఏర్పడడం మ త్స్యకారులకు మింగుడు పడడం లేదు. జిల్లాలో మొత్తం 235 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా 17వేల 563మంది సభ్యులు ఉన్నారు. 2016 నుంచి 2024వరకు వంద శాతం రాయితీపై చెరువుల్లో చేప పిల్లలను వదిలినా మత్స్యకారులకు ప్రయోజనం చేకూరలేదనే విమ ర్శలు ఉన్నాయి. అధికార, ప్రతిపక్షాలకు చెందిన వారు మత్స్యకార్మికుల పొట్టకొట్టి కోట్ల రూపాయ లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. రాజకీ య ఒత్తిళ్ల కారణంగా అధికారులు పట్టించుకోక పోవడం, సొసైటీలో ముఖ్యులు కొందరు అధికా రుల మధ్య లోపాయికారి ఒప్పందాల కారణం గా తమకు న్యాయం జరగలేదని మత్స్యకారులు వాపోతున్నారు.

దిగుబడి వచ్చే పరిస్థితి లేదు..



సకాలంలో చేప పిల్లలను చెరువులు, కుంటల్లో వదలక పోవ డం కారణంగా దిగుబడి అనుకు న్న స్థాయిలో వచ్చే పరిస్థితి లేదు. దీని కారణంగా చేపల వేటనే వృత్తిని కొనసాగిస్తున్న వారికి జీవనోపాధి లేకుండాపోయే పరిస్థితులు దాపు రిం చాయి. సెప్టెంబరు మాసాంతం వరకు చేప పిల్లలను వదిలినా అమ్మతట్టు లాంటి రోగాలతో చేప పిల్లలు మృత్యువాత పడుతాయి. దీని కారణంగా మా ఉపాధి దెబ్బతినే పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.

- సైదులు, మత్స్యకారుడు, నాగర్‌కర్నూల్



బతుకమ్మ పండుగను సంబురంగా చేసుకోవాలి

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ బదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ సంప్రదాయానికి ప్రతీక అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలం దరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బతుకమ్మల నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతీ ఒక్కరు ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

స్వామి దర్శనం కోసం వెళ్తుండగా..

- బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్
- భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

7



విద్యుద్దీపాలంకరణలో జోగుళాంబ అమ్మవారి ఆలయం

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

- విద్యుద్దీపాల అలంకరణలో అలంపూరు ఆలయాలు

అలంపూర్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అలంపూ రు ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్స వాలలో జోగుళాంబ దేవి రోజుకో రూపంలో భక్తుల కు దర్శనం ఇవ్వనున్నారు. మొదటి రోజు ఉదయం ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశం, గణపతి పూ జ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నా రు. సాయంత్రం 6:30 గంటలకు అంకురారోహణ, ధ్వజారోహణతో కార్యక్రమాలు ప్రారంభించనున్నా రు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీరు వంటి ఏర్పాట్లు చేశారు.

క్యాన్సర్‌పై కంగారేల?

- ఉమ్మడి జిల్లాల్లో క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు
- అందుబాటులోకి కీమోథెరపీ సేవలు
- చివరి దశ రోగులకు ప్యాలియేటివ్ కేర్ సెంటర్
- నేడు క్యాన్సర్ బాధితుల సాంత్వన దినం



పాలమూరులోని క్యాన్సర్ కేర్ సెంటర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం)/కందనూలు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తోంది. రోజురోజుకు క్యాన్సర్ రో గులు కూడా పెరుగుతున్నారు. కానీ వైద్యం అంద క చాలా మంది చనిపోతున్నారు. మరికొంతమంది బతికి ఉండి నరకం చూస్తున్నారు. వారికి వైద్యం చేయించా లంటే లక్షల రూపాయలు ఖర్చు అయ్యే వి. ఒకవేళ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకో వాలంటే హైదరాబాద్‌కు వెళ్లాల్సిందే. లేదంటే ఇక్క డే ఉంటూ చావుకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితికి చమరగీతం పాడే రోజులు వచ్చాయి. ప్రభుత్వం కూడా క్యాన్సర్ రోగు లకు సాంత్వన కలిగించేలా ప్రతీ జిల్లాకు ఒక క్యాన్సర్‌కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం జనరల్ ఆసుపత్రిలో కూడా సెంటర్ ఏర్పాటు చే యడంతో పాటు కీమోథెరపీ సేవలు కూడా అం దుబాటులోకి వచ్చాయి. దీంతో పాటు ప్యాలియేటి వ్‌కేర్ సెంటర్ కూడా ఉండడంతో చనిపో తామనే భయాన్ని వీడి బతుకుతామనే ఆశను కలిగిస్తోంది. అలాంటి క్యాన్సర్ రోగులకు ఆశ, మద్దతు, సంఘీ భావాన్ని అందించడానికి

- మిగతా 6లో..



జ్యోతి ప్రజ్వలన చేసిక్రీడాపోటీలను ప్రారంభిస్తున్న శివసేనారెడ్డి, మేఘారెడ్డి

క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

'హిందూ, ముస్లింల ఐకమత్యంతోనే స్వాతంత్య్రం'

7

- ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జబ్బార్

తగ్గుతున్న బాలికల నిష్పత్తి

- 1,000 మంది బాలురు ఉంటే 930 మంది బాలికలు
- స్కానింగ్‌లలో లింగ నిర్ధారణ చేస్తున్నట్లు ఆరోపణలు
- చోద్యం చూస్తున్న అధికారులు



గద్వాలలోని ఓ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న వైద్యసిబ్బంది (ఫైల్)

గద్వాల క్రైం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యో తి): జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆడ, మగ నిష్పత్తి రోజు రోజుకు తగ్గిపోతోందని చెప్పవ చ్చు. తమ ఇంటికి తప్పని సరిగా వారసుడు ఉండాలని ఎక్కువ మంది స్కానింగ్ సెంట ర్లకు వెళ్తూ గర్భంలో ఉన్న పిండం ఆడ, మగ అని తెలుసుకుంటున్నారు. వీటితో పా టు కొన్ని ఆస్పత్రులలో డాక్టర్లు కూడా నేరు గా లింగనిర్ధారణ చేస్తున్నట్లు విశ్వసనీయం గా తెలుస్తోంది. ఆడ అయితే ఆదిలోనే తుం చేలా అబార్షన్లు చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా చేయడం వల్ల జిల్లా లో ఆడ శిశువుల సంఖ్య గణనీయంగా తగ్గు తున్నట్లు తెలుస్తోంది.

క్రమంగా తగ్గుతున్న బాలికలు

గద్వాల జిల్లాలో ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రిలో మగ శిశువులు 4,831 మంది జ న్మించగా.. ఆడ శిశువులు 4597 మంది జ న్మించారు. వీరి రేషియో 952 ఉన్నట్లు వైద్యా. ధికారులు తెలిపారు. అలాగే ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జన్మించిన వారు 4,926 మగ, 4,622 ఆడవారు జన్మించారు. వీరి రేషియో 938 ఉండగా ఇప్పుడు ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు 3,743 మగ, 3,481 ఆడవారు జన్మించారు. రేషియో మాత్రం 930 ఉన్నట్లు అధికారులు చెబుతు న్నారు. ప్రతీ ఏడాదికి క్రమంగా ఆడవారి సంఖ్య తగ్గుతూ వస్తోందని తెలుస్తోంది.

జిల్లాలో 25 స్కానింగ్ సెంటర్లు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గర్భిణులు రెండు సార్లు (5వ నెల, 7వ నెల) మాత్రమే స్కానింగ్ చేయిస్తే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే కొంతమంది మహి ళలు 3వ నెల కూడా స్కానింగ్ చేయిస్తున్నా రని దీంతో స్కానింగ్‌లో వచ్చే కిరణాల వల్ల ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 25 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో అను మతులు లేకుండా స్కానింగ్ సెంటర్లు నిర్వ హిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి వారికి ముందుగానే లింగనిర్ధారణ చేస్తున్నట్లు తె లుస్తోంది. దీంతో కొందరు ఆదిలోనే అబా ర్షన్లు చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా యి. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు డాక్టర్లు, సిబ్బంది జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా సమీపంలో ఉన్న ఓ స్కా నింగ్ సెంటర్‌కు రెఫర్ చేస్తున్నట్లు తెలు స్తోంది. గద్వాల జిల్లాకు కర్నూల్ దగ్గరలోనే ఉండటంలో అక్కడికి వెళ్లి కూడా కొందరు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఆడ శిశువు ఉంటే గర్భంలోనే తుంచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

గతంతో పోలిస్తే ...



గతంతో పోలిస్తే ఇప్పుడు బాలికల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నది. 5, 6 సంవత్సరాల క్రితం 1,000కి 866 మంది బాలికలు ఉండేవారు. ఇప్పుడు క్రమంగా పెరుగుతూ వస్తున్నది. లింగనిర్ధారణ చేస్తే చర్యలు తీసుకుంటాం. అబార్షన్లు కాకుండా నిఘాను పెంచాం. ప్రతీ నెల కూడా స్కానింగ్ సెంటర్లను పరి శీలించి వివరాలు సేకరిస్తున్నాం. అనుమతి లేని స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసు కుంటాం. గతంలో కొన్ని స్కానింగ్ సెంట ర్లకు నోటీసులు కూడా జారీ చేశాం.

- డాక్టర్ సిద్దప్ప, డీఎంహెచ్‌ఓ



మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

భారీ వర్షం

తాడూరు/అచ్చంపేటటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆదివారం భారీ వర్షం కురిసింది. అచ్చంపేటలో శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలుకాలనీలు జలమయమయ్యాయి. పట్ట ణ సమీపంలోని సబ్‌స్టేషన్ చుట్టూ వర్షపునీరు చేరడంతో అప్రమత్తమైన అధికారులు ఔట్‌గోయింగ్ ఇన్ కమింగ్ సరఫరా నిలుపుదల చేశారు. ప్రమా దం తప్పింది. అచ్చంపేట పట్టణంలో 28 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా తాడూరు, యాదిరెడ్డిపల్లి, ఇంద్రకల్, యత్మ తాపూర్, గుంతకోడూరు, అల్లాపూర్, యంగంపల్లి, ఆకునెల్లికుదురు, పొల్మూరు, గుట్టలపల్లి గ్రామాలల్లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో వర్షపు నీరు లోలెవల్ కాజ్‌వేలు పొంగిపొర్లాయి. మేడిపూర్ పాఠశాల భవనంలోకి వర్షపు నీరు చేరింది. పత్తి పగులుతున్న సమయంలోనే ఇలాంటి వర్షాలు కురవడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు.



గుంతకోడూరులో మిరప పంటలో నిలిచిన వర్షపు నీరు

టెన్షన్ మళ్లీ షురూ..!

» టీడీగుట్టపై మరో చిరుత » ముందునుంచి కనిపిస్తున్నది ఇదే చిరుత

» మధ్యలో ఎంటరైన ఆడపులి

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పాల మూరు ప్రజలను చిరుతలు హడలెత్తిస్తున్నాయి. ఒక చిరుత చిక్కిందని సంతోషం ఎక్కువ రోజులు కాకముందే మరో చిరుత దర్శనమివ్వడం ప్రజలను భయాందోళనకు గురిచేస్తుండగా, అధికారులను టెన్షన్ పెడుతోంది. ఆదివారం సాయంత్రం టీడీగుట్టపై చిరుత దర్శనమివ్వడం స్థానిక ప్రజల్లో కలకలం చోటుచేసుకుంది. నాలుగున్నర నెలల క్రితం నుంచి టీడీగుట్టపై చిరుత కనిపిస్తుండటంతో చిరుతను పట్టుకునేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలంటూ లేదు.

ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చిన తరువాత ఎట్టకేలకు చిరుత బోనులో చిక్కడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇక చిరుత భయం పోయిందనుకుంటున్న సమయంలో చిరంజీవి నటించిన మృగరాజు సినిమాలో ఒక సింహాన్ని అంతమొందించిన తరువాత అసలు సింహం బయటకు వచ్చినట్లుగా మరో చిరుత ప్రజలకు దర్శనమివ్వడం ఆందోళన కలిగిస్తోంది.

మొదటి నుంచి కనిపించిన మగ చిరుత స్థానంలో బోనులో చిక్కింది ఆడచిరుత అని తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ రోజే కంగుతిన్నారు. అడవిలో అధికారులు సేకరించిన పగ్‌మార్కులన్నీ మగ చిరుతవే. మగచిరుత ఒక్కటే ఉందని భావిస్తుండగా, బోనులో ఆడచిరుత చిక్కడంతో మగచిరుత మళ్లీ వస్తుందని అధికారులు ఇప్పటికీ అడవిలో ఏర్పాటు చేసిన బోనులను అలానే ఉంచారు. నాలుగింటిలో చిరుత చిక్కిన బోనును తీసుకురాగా మిగతావి అడవిలోనే ఉన్నాయి. ఇప్పుడు చిరుత దర్శనమివ్వడంతో ప్రజలతో పాటు అధికారుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ఆడ, మగ ఉండటంతో పిల్లలు కూడా ఉన్నాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని అధికారులు చెబుతున్నారు. జూపార్కుకు తరలించిన ఆడపులిని అక్కడ వైద్యులు పరీక్షించారు. ఆ చిరుత వయస్సు 18 నెలలుగా కాగా ఇప్పటివరకు సంతానం కలగలేదని పరీక్షలో తేలడంతో అడవిలో చిరుత పిల్లలు లేవని అధికారులు నిర్ధారణకు వచ్చారు.

క్యాన్సర్‌పై కంగారేల?

(5వపేజీ తరువాయి)

ప్రతీ ఏడాది సెప్టెంబరు 22న క్యాన్సర్ బాధితుల సాంత్వన దినాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం...

● 1400 మందికి పైగా క్యాన్సర్ బాధితులు...

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో వచ్చే మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన చాలా మంది ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. అయితే అనధికారిక లెక్కల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో 1400 మంది వరకు క్యాన్సర్ బాధితులు ఉన్నారు. ఇందులో కొంతమందికి నిర్ధారణ అయ్యి ప్రైవేటులో చికిత్స పొందుతుండగా, మరికొంతమంది నిర్ధారణ అయినప్పటికీ చికిత్స తీసుకోకుండా ఇంటివద్దే ఉంటున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా అధికారిక లెక్కల ప్రకారం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బాధితులే ఎక్కువ మంది ఉన్నారు. మొత్తం 150 మంది వరకు ఉన్నారు. అదేవిధంగా రెండో స్థానంలో రొమ్ము క్యాన్సర్ 85 మంది, నోటి క్యాన్సర్ 107మంది, మిగతా ఇతర క్యాన్సర్ బాధితులు 220 మంది ఉన్నారు. అయితే చాలా మంది రోగులు చివరి దశలోనే గుర్తించబడుతున్నారు. ముందస్తుగా గుర్తిస్తే దీన్ని చికిత్స ద్వారా నయం చేసేందుకు అవకాశం ఉంది.

● జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లాకు ఒక క్యాన్సర్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసింది. ప్రస్తుతం జిల్లాలో కూడా ఒక క్యాన్సర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి నుంచి కీమోథెరపీల పర్యవేక్షణకు ఓ ప్రొఫెసర్ డాక్టర్‌ను కూడా నియమించింది. దీంతో పాటు ఒక అంకాలజిస్టు డాక్టర్, ఒక స్టాఫ్ నర్సును కూడా ఏర్పాటు చేయించింది. ఇందులో ప్రస్తుతం కీమోథెరపీ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చారు. ఇటీవల ఈ సేవలు ప్రారంభం కావడంతో ఇద్దరికి కీమో థెరపీ చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్‌లో పరీక్షలు చేసిన తర్వాత అక్కడ నిర్ధారణ అయిన వారిని ఆయా జిల్లాలకు పంపిస్తున్నారు. వారికి జిల్లా కేంద్రాల్లోని సెంటర్‌లో కీమో థెరపీ సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా ఉచితంగానే కీమోథెరపీ మందులు ఇస్తున్నారు. బయటి స్పెషాలిటీ ఆసుపత్రిలో కీమో థెరపీ కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా ఉచితంగానే ఈ సేవలు అందుబాటులోకి తెచ్చారు.



క్యాన్సర్ రోగికి కీమో థెరపీ చేస్తున్న వైద్య సిబ్బంది

● చివరి దశలో ఉన్న రోగులకు..

క్యాన్సర్ వ్యాధి బారిన పడి చివరి దశలో ఉండి చేరదీసే వారు లేక, హైదరాబాద్‌కు వెళ్లి చికిత్స చేయించుకునే స్తోమత లేని వారికి క్యాన్సర్ కేర్ సెంటర్‌లోనే ప్యాలియేటివ్ సేవలు కూడా అందిస్తున్నారు. ఈ ఏడాది సెంటర్ ద్వారా కొత్తగా 83 మంది చికిత్స పొందారు. అదేవిధంగా 597 మంది ఓపీ సేవలు తీసుకున్నారు. దీంతో పాటు 2,500 మందికి మొబైల్ వ్యాన్ తీసుకెళ్లి ఇంటివద్ద నుంచే వైద్యసేవలు అందించారు.

ఈ సెంటర్‌లో రోగుల వ్యాధి లక్షణాలను బట్టి డ్రెస్సింగ్, పొట్టలో చేరిఉన్న నీటిని తీసేయడం, ఫిజియోథెరపీ, ఫ్యామిలి ట్రైనింగ్ అండ్ కౌన్సెలింగ్ సేవలు ఉచితంగా అందిస్తున్నారు.

ప్రారంభ దశలో గుర్తిస్తే నిరోధించవచ్చు



క్యాన్సర్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే నిరోధించవచ్చు. వ్యాధి మీద అవగాహన పెంచడానికి దీనికి సంబంధించిన జాగ్రత్తలు ముందస్తు వ్యాధి నిర్ధారణ వంటి అంశాల్లో ప్రజలను చైతన్యవంతులు చేయడానికి ఉపయోగించాల్సిన అవసరం ఉంది. క్యాన్సర్ చికిత్సలో భాగంగా కీమో థెరపీ, సర్జరీ, రేడియాలజీ, ఏమోనోథెరపీ ఉండే టెస్టులతో చికిత్సలు నిర్వహిస్తారు. ఈ చికిత్స కొంతమందికి చాలా కఠినంగా ఉంటుంది.

- డాక్టర్ బిల్లాకంటి రాజ్‌కుమార్ క్యాన్సర్ వ్యాధి నిపుణుడు, నాగర్‌కర్నూల్

వణికించిన వాన

» లోతట్టు ప్రాంతాలు జలమయం

» పేటలో కూలిన చెట్లు, తెగిన వైర్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం

» అంతర్రాష్ట్ర రహదారిపై ఏరులై పారిన వర్షపు నీరు

» ప్రజలకు తప్పని పాట్లు

నారాయణపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏకధాటిగా కురిసిన వర్షం ప్రజలను వణికించింది. నారాయణపేటలో ఆదివారం సాయంత్రం గంటపాటు వర్షం దంచి కొట్టింది. ఈదురుగాలులు వీచాయి. వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మురుగుకాల్వలు నిండి రోడ్లపై వర్షపు నీరు ఏరులై పారాయి. లోతట్టు ప్రాంతాలైన సింగార్‌బేస్, ఎస్పీ కార్యాలయం, సత్యసాయి కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు అంతర్రాష్ట్ర రహదారి, అశోక్‌నగర్‌లలో వర్షపు నీరు నిండుకుండలా మోకాళ్ల ఎత్తువరకు పారాయి. సింగార్‌బేస్‌లోని పలు ఇళ్లల్లోకి నీరు చేరాయి. రహదారులు జలమయం కావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.

కోర్టు వద్ద విద్యుత్ వైర్లు తెగిపోగా గాంధీనగర్‌లో చెట్టు పడడంతో జిల్లా కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కుండపోతలా కురిసిన వర్షంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.

● ఊట్కూర్ : మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.

పత్తి పంట చేతికొచ్చే దశలో వర్షం రావడంతో రైతులు ఆందోళన చెందారు. ఆదివారం సాయంత్రం మండలంలో 17 మి.మీ. వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.



పేటలోని సత్యసాయి కాలనీలో నిలిచిన వర్షం నీరు



పేట సింగార్‌బేస్‌లో రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు



ఊట్కూర్‌లో కురుస్తున్న వర్షం

సౌత్ ఇండియా కరాటే పోటీలో

జడ్చర్ల విద్యార్థి ప్రతిభ



సౌత్ ఇండియా కరాటే పోటీలో కటాస్ విభాగంలో బంగారు పతకాన్ని అందుకుంటున్న శ్రీహరిణి

జడ్చర్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో దామోచోటుఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే పోటీలో జడ్చర్ల విద్యార్థి శ్రీహరిణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. అండర్-8 కటాస్ విభాగంలో సాధించిన బంగారు పతకాన్ని ఆల్ ఇండియా సీనియర్ మాస్టర్స్ సురభివేణుగోపాల్ చేతుల మీదుగా అందుకుంది.

ఈ కరాటే మాస్టర్ కేశవ్‌తో పాటు సీనియర్ కరాటే మాస్టర్‌లు పురం వెంకటేశం, గోపన్న, మురుగన్, పూర్ణచందర్, కుషల్, సుశాంత్, రాజుయాదవ్, సాయి, గోపినాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఎస్పీ యోగేష్‌గౌతమ్

నారాయణపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాలను జిల్లా ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో మొత్తం 156 దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మండపాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేస్తామని, ఆర్గనైజర్లు ఉత్సవాలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.

దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయొద్దని, ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టొద్దని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయంలో 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

ఆశయాలను కొనసాగిద్దాం



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కల్వకుర్తి, సెప్టెంబరు21(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు నాయకులు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ కమిటీ అధ్యక్షులు మేకల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహాదారులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బావండ్ల వెంకటేష్, పద్మశాలి సంఘం కార్యదర్శి మాకం రమేష్, కోశాధికారి గంజి ప్రసాద్, నాయకులు జమున, శ్రీకాంత్, మధు, అమరేందర్, రమేష్‌చారి, గంగాధర్‌చారి, బాబీదేవ్, కృష్ణగౌడ్, శ్రీకాంత్, శ్రీనివాసులు, బోజిరెడ్డి, పాండు, జంగయ్య, గోవర్ధన్, వెంకటేష్, శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

● కొండాపురం, జాంపల్లి గ్రామస్థుల నిరసన



జాంపల్లి రోడ్డుపై ఏర్పడిన గుంత వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

ధరూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర రహదారిపై ఏర్పడిన భారీ గుంతల వల్ల తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని కొండాపురం, జాంపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. వారి ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని విమర్శించారు. లక్షలాది రూపాయలు ట్యాక్స్ పేరిట వసూలు చేస్తున్న ప్రభుత్వాలు అధ్వాన రోడ్ల మరమ్మతులను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆదివారం అంతర్రాష్ట్ర రహదారి జాంపల్లి వద్ద రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత వద్ద కొండాపురం, జాంపల్లి గ్రామస్థులు ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గుంతల రోడ్డుపై నిత్యం ప్రయాణికులు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండాపురం గాజుల కృష్ణారెడ్డి, జాంపల్లి నరసింహులు, కొండాపురం తెలుగు రవి, అల్లపాడు కొండన్న, రవి, మాదే, పద్మారెడ్డి ఉన్నారు.

ఘనంగా పాగుంట వెంకన్న కల్యాణం

కేటీదొడ్డి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపురం గ్రామ సమీపంలోని కొండపై వెలసిన పాగుంట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా అర్చకులు, ఆలయ పెద్దలు స్వామి, అమ్మవారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. వేకువజామునే స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పలురకాల అభిషేకాలు జరిపించి పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో భక్తులతో కలిసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామి, అమ్మవారి కల్యాణాన్ని అర్చకులు ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్ కుమార్, అర్చకులు, ఆలయ పెద్దలు శేషిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కార్యకర్తల ప్రత్యేక పూజలు

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పాగుంట లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంతు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల అధ్యక్షుడు ఉరుకుందు, నాయకులు గోపి, వెంకన్నగౌడ్, రాజేష్, యుగేందర్‌గౌడ్, రఘుకుమార్‌శెట్టి, టీచర్ గోవిందు, నారాయణ, వీరన్న, వీరన్న, శేఖర్ రెడ్డి, తిమ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి ఉన్నారు.



కల్యాణోత్సవంలో భాగంగా తాళిని చూపిస్తున్న అర్చకులు

ఆలయానికి విరాళం

కర్ణాటకలోని రాయచూరు జిల్లా అవిష్పాడు గ్రామానికి చెందిన సెంట్రింగ్ రంగప్ప అలివేలు మంగమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివారం రూ.5లక్షల 50వేలను విరాళంగా అందజేశారు.



ఆకట్టుకుంటున్న గుండం జలపాతం

అమ్రాబాద్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న గుండం జలపాతం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ఇటీవల కురుస్తున్న వర్షానికి బుగ్గలు, పాటెమ్మ చేను వాగుల ద్వారా వచ్చిన వర్షపు నీరు గుండం జలపాతం దగ్గర కలుస్తుండడంతో ఇక్కడ వరద ఉధృతంగా ఉంటోంది. ఇక్కడి నుంచి ఈ వరద నీరు దుందుభీ నది ద్వారా కృష్ణా నదిలో కలుస్తుంది. జలపాతం ఆహ్లాదకరంగా ప్రవహిస్తుండటంతో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు అక్కడికి చేరుకొని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు.



మైసమ్మ దేవతకు పూజలు చేస్తున్న భక్తులు

మైసమ్మ దేవతకు

భక్తి శ్రద్ధలతో పూజలు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామ శివారులో భక్తుల కొంగుబంగారంగా వెలిసిన మైసమ్మ దేవతకు ఆదివారం భక్తులకు పూజలు నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఆదివారం భక్తులు తక్కువ సంఖ్యలో మైసమ్మ దేవతను దర్శించుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. భక్తుల నుంచి ఆదివారం మొత్తం రూ. 38,209 ఆదాయం వచ్చినట్లు ఈఓ రామేశ్వర్‌శర్మ తెలిపారు.

నవరాత్రులకు ముస్తాబైన దేవీ ఆలయాలు



ఆలయంలోని అంబా భవాని మాత

కొత్తకోట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : హిందువులు ప్రతిష్ఠాత్మకంగా తొమ్మిది రోజుల పాటు పూజలు, అర్చనలు నిర్వహించకునే దేవీ నవరాత్రుల ఉత్సవాలకు మండలంలోని దేవీ ఆలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని భవాని శంకర ఆలయంలోని భవాని మాత, భక్త మార్కండేయస్వామి దేవాలయంలోని పార్వతి దేవీ, కన్యకా పరమేశ్వరి ఆలయంలోని వాసవి మాత, కానాయపల్లి, పామాపురం గ్రామాల్లోని కోటిలింగేశ్వరస్వామి, రామేశ్వరస్వామి దేవాలయాల్లోని జ్ఞానాంబికా దేవీ, భ్రమరాంబికా దేవీ తొమ్మిది రోజుల పాటు రోజు ఒక దేవతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

విద్యుత్ దీపల అలంకరణలతో ఆలయాలు..

శరన్నవరాత్రుల సందర్భంగా కొత్తకోటలోని భవాని శంకర, భక్త మార్కండేస్వామి, కన్యకా పరమేశ్వరి, కోటిలింగేశ్వర స్వామి, రామేశ్వరస్వామి ఆలయాలను విద్యుత్ దీపలతో అలంకరించారు. పూజలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.

ముస్తాబైన ఆలయాలు

ఆత్మకూరు : దేవీ నవరాత్రుల సందర్భంగా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని బాలబ్రహ్మేశ్వరస్వామి కేశవస్వామి ఆంజనేయస్వామి వేంకటేశ్వరస్వామి ఆలయాలను భక్తులు అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.



ముస్తాబైన కొత్తకోటలోని భవాని శంకర దేవాలయం

క్రైం కార్నర్

స్వామి దర్శనం కోసం వెళ్తుండగా..

» బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్

» భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

చిన్నచింతకుంట ,సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : దైవదర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. భర్త మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పట్టణంలోని వీరన్నపేటకు చెందిన శ్రీనివాసులు (55), భార్య నిర్మల బైక్‌పై కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరారు. తిర్మలాపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ ఢీకొనడంతో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందగా, భార్యకు తీవ్రంగా గాయాలపాలై, కాలు విరిగింది. గమనించిన స్థానికులు 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. శ్రీనివాసులు సోదరుడు గౌరిశంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణ ఓబుల్‌రెడ్డి తెలిపారు.

ప్రేమ విఫలమైందని యువకుడి ఆత్మహత్య

నవాబ్‌పేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాను ప్రేమించిన అమ్మాయి దక్కదేమోనన్న బెంగతో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కాకర్జాల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని భగేలి జిల్లా సిద్ధార్థనగర్‌కు చెందిన మోహన్ (20) కొంత కాలంగా అదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు మోహన్‌పై కేసు పెట్టి జైలుకు పంపారు. జైలు నుంచి వచ్చిన అనంతరం మోహన్‌ను ఆయన కుటుంబ సభ్యులు పనికి వెళ్లాలని సూచించడంతో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం కాకర్జాల గ్రామంలో కొత్తగా ఏర్పాటవుతున్న మనోహర్ పరిశ్రమలో పనికి రెండు నెలల క్రితం వచ్చాడు. ఇక్కడ పని చేసుకుంటూ నిత్యం ఆ అమ్మాయి గురించి ఆలోచిస్తు ఈనెల 19న విద్యుత్ వైరుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తండ్రి రంజిత్ ఆదివారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ జనార్దన్ తెలిపారు.

భార్య మందలించిందని..

పురుగుల మందు తాగిన భర్త

» చికిత్స పొందుతూ మృతి

జడ్చర్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మనస్తాపానికి గురైై వ్యక్తి పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కొండేడు గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ కమలాకర్ తెలిపిన వివరాల మేరకు... పడకంటి యాదగిరి (47), భీమమ్మలు భార్యభర్తలు. వీరితో పాటు కుమార్తె కలిసి కొండేడు గ్రామంలో నివాసం ఉంటున్నారు. భర్త ఏ పనిచేయకుండా నిత్యం మద్యం తాగుతూ ఉండేవాడు. శనివారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఖాళీగా ఉన్న భర్తను పొలం వద్దకు వెళ్లి రమ్మని భార్య చెప్పింది. అలాగే ఏదైనా పనిచేయొచ్చుగా అని సూచించింది. దీంతో మనస్తాపానికి గురైన యాదగిరి ఇంట్లో ఉన్న పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

తిమ్మాజిపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని సూర్యనాయక్‌తండాకు చెందిన మూడావత్ బిఖ్యానాయక్(33) చేపల వేటకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్ఐ హరి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. టైల్స్ మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించే ఆయన తరచూ చేపల వేటకు వెళ్లేవాడని అదే మాదిరిగా శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. మరుసటి రోజు ఇద్దరు వ్యక్తులు గ్రామం చుట్టూ వెతుకుతూ చెరువు కట్టపై వెళ్లి చూడగా చెప్పులు, దుస్తులు కనిపించాయి. అతడి ఆచూకీ మాత్రం లభించలేదు. ఆదివారం తిరిగి కుటుంబ సభ్యులతో కలిసి చెరువు వద్దకు వెళ్లి చూశారు. అప్పటికే చెరువులో మృతదేహం తేలింది. తండ్రి ముడావత్ మాన్యనాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బోర్లాపడి మహిళ..


భారతమ్మ (ఫైల్)

నవాబ్‌పేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ బోర్లాపడి మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని తీగలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గూళ్ల భారతమ్మ(50) తన పొలంలో పనిచేసుకుని శనివారం రాత్రి ఇంటికి వచ్చి కొడుకు, కోడలితో కలిసి భోజనం చేసి నిద్రించింది. కాలకృత్యాల కోసం ఇంట్లో నుంచి బయటకు వచ్చే క్రమంలో భారతమ్మ బోర్లాపడిపోవడంతో ముక్కుకు గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. కుమారుడు నర్సింహులు తన తల్లి మృతిపై ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఏఎస్ఐ తెలిపారు.

కర్ణాటక బస్సు ఢీకొని యువకుడు..

మక్తల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కర్ణాటక బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం నల్లజానమ్మ ఆలయ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన శివన్న (35) పనులు ముగించుకొని గ్రామానికి వెళ్తుండగా, హైదరాబాద్ నుంచి కర్ణాటక వెళ్తున్న బస్సు ఢీకొట్టడంతో శివన్న తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతరు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి తెలిపారు.

కృష్ణానదిలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

పెంట్లవెల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు సమీపంలో కృష్ణానదిలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం ఆదివారం సాయంత్రం లభ్యమైంది. ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జటప్రోలు గ్రామానికి చెందిన యువకులు బహిర్భూమికి పుష్కరఘాట్ వద్దకు వెళ్లారు. ఆ సమయంలో నీటిలో తేలుతున్న వృద్ధురాలి మృతదేహం కనిపించడంతో గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. నదిలో ఉన్న మృతదేహాన్ని బయటికి తీసి వృద్ధురాలిగా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈమె వయస్సు 70 నుంచి 80 ఏళ్లు ఉండొచ్చని, ఆకు పచ్చని రంగు చీర, నల్లని జాకిటు ధరించి ఉన్నట్లు వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి అమ్ముతూ పట్టుబడిన

ఒడిశా వాసి

» 37 గ్రాముల గంజాయి సీజ్

కల్వకుర్తి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గంజాయి అమ్ముతుండగా ఒడిశా చెందిన అశ్విన్‌కుమార్ సాహూను పట్టుకున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి ఆదివారం తెలిపారు. ఒడిశాకు చెందిన అశ్విన్‌కుమార్ సాహూ కల్వకుర్తి సమీపంలోని కాటన్ మిల్లులో పని చేస్తున్నాడు. ఇతనికి గంజాయి తాగే అలవాటు ఉంది. ఒడిశా నుంచి ఇక్కడికి వచ్చేటప్పుడు వెంట గంజాయి తీసుకుని వచ్చి అవసరం ఉన్న వారికి అమ్ముతూ ఉండేవాడు. అదేక్రమంలో శనివారం మార్చాల పంచాయతీ పరిధిలోని కాటన్ మిల్లు మైసమ్మ గుడి వద్ద అమ్ముతున్నాడని సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని వద్ద నుంచి 37గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి న్యాయాధికారి ఎదుట హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

» ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి


క్రీడాజ్యోతిని పట్టుకున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేనారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ అంతర్ జిల్లా సీనియర్ పురుష, మహిళల సెపక్ తక్రా చాంపియన్‌షిప్ ప్రారంభించారు. ఈ పోటీలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ముఖ్య అతిథులు హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించినట్లు తెలిపారు. సెపక్ తక్రా క్రీడకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందన్నారు. అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు కృషి చేస్తామన్నారు. వనపర్తి జిల్లాకు రూ.57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేయించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదని క్రీడలకు కూడా నిలయమన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వాసి కావడం ఎంతో గుర్వించదగిన విషయమన్నారు. సెపక్ తక్రాలో రాణించి ఇన్‌కం ట్యాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సాధించిన ఘనపురం చెందిన రాళ్ల నవతను ఎమ్మెల్యే అభినందించారు. ఈ టోర్నీలో రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి జిల్లాకు పురుష, మహిళల చొప్పున రెండు జట్లు హాజరయ్యాయని, మొత్తం 20 జట్లు క్రీడల్లో పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సెపక్ తక్రా ఉమ్మడి జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సెపక్ తక్రా ఆడుతున్న క్రీడాకారులు

దేశ హితమే ప్రధాని మోదీ అభిమతం

» ఎంపీ డీకే అరుణ


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీ డీకే అరుణ

నారాయణపేట/ నారాయణపేటరూరల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశ హితమే ధ్యేయంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని, ఇందుకు అందరం అండగా నిలవాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆదివారం నారాయణపేట మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో సేవా పక్షోత్సవంలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్, సేవా పక్షోత్సవాల్లో పాల్గొన్న పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ వార్డులో మనవంతుగా పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. అనంతరం తిర్మల్‌దేవునిపల్లిలో తిర్మలనాథుడి పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో రతంగ్‌పాండురెడ్డి, సత్యయాదవ్, పీ.శ్రీనివాస్, కెంచె శ్రీనివాస్‌లు, లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నారాయణపేటలో ఎంపీ డీకే అరుణ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొల్లంపల్లికి చెందిన అనంతమ్మకు రూ.22,500, ఎక్లాస్‌పూర్‌కు చెందిన బీంశప్పకు రూ.23,500, ఊట్కూర్ మండలం పెద్దపొర్లకు చెందిన సాయమ్మ రూ.9 వేల చెక్కులను ఇచ్చారు. నందునామాజీ, సత్యరఘుపాల్‌రెడ్డి, పోషల్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి ఆశ్రమ హాస్టల్ వర్కర్ల నిరసన


కొల్లాపూర్‌లో బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న హాస్టల్ వర్కర్లు

కొల్లాపూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్‌లో పని చేస్తున్న రోజు వారి కూలీలను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడి ఆదివారం నిరసన తెలిపారు. మండల కేంద్రంలో ఎస్టీ బాలుర హాస్టల్ నుంచి ఎన్టీఆర్ చౌరాస్తా వరకు ర్యాలీగా వచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శివ వర్మ మాట్లాడుతూ... గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్‌లో పని చేస్తున్న వర్కర్లను క్రమబద్ధీకరించాల'ని జీఓ నెంబర్ 64ను నిలిపివేయాలని పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో శారద మణి, బాలస్వామి, రమణమ్మ, పార్వతమ్మ, సాయికుమార్, ఉషమ్మ, రంగమ్మ, ఉసమ్మ, చెన్నమ్మ, లక్ష్మీ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీచుపల్లిలో 'శివమణి' పూజలు


బీచుపల్లిలో కళాకారుడు శివమణి

ఎర్రవల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ డ్రమ్స్ కళాకారుడు శివమణి ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన బీచుపల్లిని సందర్శించారు. తమ పూర్వీకులకు బీచుపల్లి కృష్ణానది ఒడ్డున పిండప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని పుష్కర ఘాట్ పురోహితుడు అనిల్‌శర్మ నిర్వహించారు. అనంతరం ఆయన కృష్ణానది తీరాన పర్యటించారు.

జూరాల డ్యాంలో దూకేందుకు యత్నం

» వివాహితను కాపాడిన పోలీసులు

ధరూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు వద్ద ఆదివారం రాత్రి వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన రేవులపల్లి జూరాల డ్యాం వద్ద చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధరూర్ మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరిని నారాయణపేటకు చెందిన రఘువర్ధన్‌రెడ్డితో ఐదేళ్ల క్రితం వివాహం చేశారు. కాగా వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో జూరాల డ్యాంలో దూకేందుకు వెళ్తున్న ఆమెను కానిస్టేబుళ్లు గోవిందు, దివాకర్ గమనించారు. ఆమెను అడ్డుకుని వివరాలు ఆరా తీసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ విషయంపై విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్ తెలిపారు.

కానిస్టేబుల్‌పై దాడి

నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కారు రోడ్డుపై నిలపడంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ పక్కకు తీయాలని చెప్పాడు. ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో ఆ వ్యక్తి వాగ్వాదానికి దిగాడు. దీంతో కానిస్టేబుల్ కారు తాళం తీసుకున్నాడు. సదరు వ్యక్తి కానిస్టేబుల్ నుంచి తాళం గుంజుకోవడానికి ప్రయత్నించాడు. దీంతో ట్రాఫిక్ కాని స్టేబుల్ చేతికి గాయమైంది. ఈ ఘటనపై స్థానిక ఎస్ఐ వివరణ కోరగా విచారణ జరుపుతున్నామని రోడ్డుపై కారు పార్కు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోవర్ధన్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో

ఇద్దరికి తీవ్ర గాయాలు

మూసాపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన ఆదివారం 44వ జాతీయ రహదారి మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట వద్ద చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని వేముల గ్రామానికి చెందిన గొల్లకృష్ణయ్య, దాసరిపల్లి గ్రామానికి చెందిన యాదయ్యగౌడ్ ద్విచక్రవాహనంపై మహబూబ్‌నగర్‌కు వెళ్లి తిరిగి వేములకు వస్తున్నారు. జాతీయ రహదారి మూసాపేట స్టేజీ సమీపంలో గుర్తుతెలియని వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

హిందూ, ముస్లింల ఐకమత్యంతోనే స్వాతంత్ర్యం

» ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జబ్బార్



కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జబ్బార్

కొల్లాపూర్ ,సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ముస్లింలకు ఉందని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ జబ్బార్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఎంకేఏ ఎల్ఐ అతిథి గృహ ఆవరణంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ముస్లిం మైనార్టీల పాత్రపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కన్వీనర్ ఎండీ సలీం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు హాజరై మాట్లాడారు.. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వేల మంది భారతీయ ముస్లింల పేర్లను లెక్కించడం, వారి త్యాగాలను విస్మరించడం అసాధ్యమన్నారు. స్వాతంత్ర్యం కోసం హిందువులు, ముస్లింలు ఐకమత్యంగా పోరాడిన ఘన చరిత్ర మనదన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనక పోవడమే కాకుండా బ్రిటీష్ సామ్రాజ్యానికి సహకరించిన సంఘ్ పరివార్ ముస్లింల దేశభక్తి, జాతీయత గురించి మాట్లాడడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగాన్ని, ప్రవేశికను తారుమారు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. భారతీయ ముస్లింలను రాక్షసులుగా చిత్రీకరించాలని ఎంచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు దేశాన్ని మత రాజ్యంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్న సంఘ్ పరివార్‌పై హిందూ, ముస్లింలు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ, శివ శంకర్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, జేవీవీ డివిజన్ అధ్యక్షుడు మహమూద్, వల్లి మాలిక్ ముంతాజ్ అలీ, రబ్బానీ పాషా, బషీర్, ఖాదర్ పాషా, ఆరిఫ్ బాషా, అల్తాఫ్, బత్తిని రాజు, సంజీవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫుట్‌బాల్ జట్ల ఎంపిక


ఉమ్మడి జిల్లా జట్టుతో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జనగామలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-19 ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాలుర జట్టు ఎంపికలను ఆదివారం స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి టోర్నీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌గౌడ్, వేణుగోపాల్, వడ్డెన్న, రమేశ్‌బాబు, భానుకిరణ్, మోయిన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన ఉమ్మడి జిల్లా బాలురు జట్టు

వంశీ, రిషి, మంజునాథ్, చంద్రసిద్ధర్థ్, ముస్తఫా, హర్షిత్, ఖాజామైనుద్దీన్, చరణ్, సిద్దప్ప, హర్షవర్ధన్, భాను, అర్జున్, మోక్షిత్, మహేశ్, అకీఫ్, ధనుష్, రాహుల్, ఎస్.భాను. పీ.రాహుల్, హరీశ్‌కుమార్.

24న ఉమ్మడి జిల్లా బాక్సింగ్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14, 17, 19 బాక్సింగ్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్ల ఎంపికలను ఈ నెల 24న ఉదయం 9 గంటలకు స్టేడియం మైదానంలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ శారదాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల, స్కూల్ బోనఫైడ్, ఆధార్‌కార్డు, పదో తరగతి మెమో జిరాక్స్ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ


రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా విద్యార్థులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించారు. ఇందులో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు జుల్ఫికర్, హఫ్సా, ఆయేషా, ఫహద్, గుల్‌ఫిషా, మహ్మద్ అజహర్, ఖీద్ర, హుజేఫ్ షరీఫ్ వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. పతకాలు సాధించడంపై మహబూబ్‌నగర్ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహంగీర్‌పాషఖాద్రీ విద్యార్థులను అభినందించారు.

మట్టి అక్రమ రవాణా అడ్డగింత


టిప్పర్ వెళ్లకుండా అడ్డుగా నిలబడిన గ్రామస్థులు

నర్వ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న టిప్పర్‌ను నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని లంకాల గ్రామస్థులు ఆదివారం ఉదయం గ్రామంలో అడ్డుకున్నారు. లంకాల శివారులో గల సంగంబండ డీ14 కెనాల్ నుంచి మట్టిని టిప్పర్లతో మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్ కోసం తరలిస్తున్నారన్నారు. గ్రామస్థులు కనీసం ఇంటి నిర్మాణం చేపడితే మట్టి దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే వీరి ఆగడాలకు హద్దు లేకుండా పోయిందని అన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు టిప్పరును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

డిగ్రీ కళాశాల భవనం కోసం స్థల పరిశీలన


సంత బజారులో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మక్తల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని సంత బజారులో ఉన్న మార్కెట్‌ను ఆదివారం విద్యా శాఖ విభాగం ఇంజనీర్ నాగశివ, పుర కమిషనర్ శ్రీరాములు పరిశీలించారు. వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల భవనం కోసం నివేదిక సి ద్ధం చేసిన నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పరి శీలించామన్నారు. కార్యక్రమంలో బోయ రవికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలంబిన్ ఉమర్, ఫయాజ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఉప్పునుంతల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఆ వు మృతి చెందిన ఘటన ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుం తల మండలంలోని కంసానిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రా మానికి చెం దిన గజ్జ శేఖర్‌గౌడ్ చెందిన ఆవు పొలంలో మేత కోసం తీసుకెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురై మృతి చెందినట్లు బాధిత రైతు వాపో యాడు. ఆవు విలువ రూ.90 వేలు ఉంటుందని రైతు తెలిపారు.

న్యూస్ బాక్స్

అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు ఎంపిక

అలంపూరు చౌరస్తా, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు మైనారిటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఉండవల్లిలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదివే షేక్ మామునీసా, ఎం నందిని ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్‌లో జరిగే అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎలిజబేత్ సుహాసిని, పీఈటీ అరుణతార తెలిపారు.

కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

● వడ్డేపల్లి మునిసిపాలిటీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ

వడ్డేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని రామచంద్రానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వడ్డేపల్లి మునిసిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ అన్నారు. ఆదివారం వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రామచంద్రానగర్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం పక్కన రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్‌ను మండల బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బోయ రామకృష్ణ మాట్లాడుతూ కాలనీలో కొన్నేళ్లుగా ప్రమాదకరంగా ఉన్న గుంతల వల్ల ప్రజలు, చిన్నారులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ రహదారిపైల తరచూ ప్రయాణించే వాహనదారులు కింద పడి ఆస్పత్రి పాలయ్యారన్నారు. ఈ విషయాన్ని మునిసిపల్ కమిషన్ రాజయ్య దృష్టికి తీసుకువెళ్లగా, కమిషనర్ స్పందించి తాత్కాలికంగా గుంతలపై కప్పితెరిచే విధంగా కప్పులు ఏర్పాటు చేశారన్నారు. వాటి స్థానంలో మ్యాన్ హోల్‌పై కప్పి తెరిచే విధంగా శాశ్వతంగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు, మోహన్‌యాదవ్, అయ్యరాజు, మద్దూరు అశోక్, రవి, బోయ పరశురాముడు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో అమావాస్య పూజలు



ఇటిక్యాల శివాలయంలో భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ఇటిక్యాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదివారం పెద్దల అమావాస్యను పురస్కరించుకొని మండలంలోని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పెద్దదిన్నెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ఇటిక్యాల శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. పెద్దలకు నైవేద్యం పెట్టారు.

జోగుళాంబకు చీరలు అందజేత

అలంపూర్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రులు సందర్భంగా తొమ్మిది రోజులు సాగే ఉత్సవాలకు గద్వాల జిల్లా సంస్థానానికి చెందిన వంశస్థులు రాజా కృష్ణ రాంభూపాల్ తొమ్మిది చీరలను అమ్మవారికి అలంకరించుటకు ఆలయ ఈవో దీప్తికి అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు శాలువా పూలమాలలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

● జిల్లా కేంద్రంలో రెండు కేంద్రాలు

గద్వాల సర్కిల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 28వ వరకు కొనసాగే ఈ పరీక్షలకు 382 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ సునీతమ్మ తెలిపారు. జిల్లా కేంద్రం గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల(టెన్త్ విద్యార్థులకు), ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల(ఇంటర్ విద్యార్థులకు)లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టెన్త్ విద్యార్థులు 217 మంది, ఇంటర్ విద్యార్థులు 165 మంది హాజరయ్యే పరీక్షలకు ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో పాటు 15 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నట్లు వివరించారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్‌లలో కొనసాగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయం కంటే గంట ముందు చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకొచ్చేందుకు ఎవరికీ అనుమతి లేదని వివరించారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం



గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి కేకును తినిపిస్తున్న ఆయన సతీమణి బండ్ల జ్యోతి



బాలసదన్‌లో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు, చిరుముదిరాజ్

● ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసిన కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు

గద్వాల న్యూటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ఆయన సతీమణి బండ్ల జ్యోతి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆయన సతీమణి కేక్‌ను తినిపించారు. అలాగే కార్యకర్తలు గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

● బాలసదన్‌లో దుస్తుల పంపిణీ

జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా చిన్నారులకు జోగుళాంబ గద్వాల జిల్లా ఎన్టీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు చిరుముదిరాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వహనుమంతు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, నాయకులు మోహన్‌రెడ్డి, చిరుముదిరాజ్, వేణుగోపాల్, హనుమంతు ఉన్నారు.

● దివ్యాంగుల ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్‌లో జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు బాబుచంటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నాయకులు మేదరి శంకర్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు నాగేందర్‌యాదవ్, డీలర్ మధు, నర్సింహులు, నెమలకంటి అంజి, ప్రదీప్‌సాగర్ ఉన్నారు.

● మొక్కలు నాటిన ఎమ్మెల్యే

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, నాయకులు ఉన్నారు.

● అన్నదానం ఎంతో సంతృప్తి ఇచ్చింది

జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ సమీపంలోని బీకేఎంఆర్ క్యాంటీన్‌లో ఐదు రూపాయల క్యాంటీన్‌లో పనిచేస్తున్న వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి రూ.5 క్యాంటీన్‌లో ఎమ్మెల్యే, ఆయన కుమారుడు సాయిసాకేత్‌రెడ్డి స్వయంగా పేదలకు అన్నం వడ్డించారు. క్యాంటీన్ ఏర్పాటు చేసి మూడేళ్లు పూర్తయ్యిందని, ఇక్కడ పేదలకు అన్నం వడ్డించడం తృప్తినిచ్చిందన్నారు.

● జోగుళాంబకు ప్రత్యేక పూజలు

అలంపూర్ : జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి ఆలయంలో చండీ హోమం, గణపతిపూజ, అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన, పూజలు చేయించారు.

● ఆశ్రమ పాఠశాలలో..

గద్వాల టౌన్: పట్టణంలోని రాఘవేంద్రకాలనీ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వారికి కేక్ తినిపించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంగన్న, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు. అలాగే పట్టణ మునిసిపాలిటీ పారిశుధ్య కార్మికులకు గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ జానకీరామ్ సాగర్, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

● సీఎల్‌సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్

గద్వాల టౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రొటోకాల్ రగడ నేపథ్యంలో సస్పెండ్ చేసిన ఇద్దరు కిందిస్థాయి ఉద్యోగులపై సెస్పెన్షన్‌ను ఎత్తివేసి వారిని విధుల్లోకి తీసుకోవాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్ డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆదివారం పట్టణంలోని స్మృతివనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వాస్తవానికి ప్రొటోకాల్ వ్యవహారమంతా కలెక్టర్ చేతుల్లోనే ఉండగా అధికారులు ఇచ్చిన ఆదేశాలను మాత్రమే కిందిస్థాయి ఉద్యోగులు అమలు చేస్తారన్నారు. రాజకీయ ఆధిపత్యం, వర్గ పోరుతో జరిగిన రగడలో కిందిస్థాయి ఉద్యోగులను బలి చేయడం సమంజసం కాదని అన్నారు. కలెక్టర్ ఈ విషయాన్ని మరోసారి పరిశీలించి ఉద్యోగులపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రభాకర్, వాల్మీకి, పల్లయ్య, నాగరాజు, ఆర్.మోహన్ ఉన్నారు.

నిబద్ధతకు ప్రతిరూపం లక్ష్మణ్ బాపూజీ



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలి సేవా సంఘం నాయకులు

● పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్

● ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

గద్వాలటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సొంత రాష్ట్రం సాధించే వరకు ఎలాంటి పదవులను స్వీకరించేది లేదని మంత్రి పదవిని వదులుకుని జీవితాంతంఅదే మాటకు కట్టుబడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిబద్ధతకు ప్రతిరూపమని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ కీర్తించారు. బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని దివంగత నాయకుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పులిపాటి వెంకటేశ్, బాపూజీ సేవలకు గుర్తింపుగా అసెంబ్లీ ఎదురుగా ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, నేటి తరానికి ఆయన జీవిత చరిత్ర అందేలా పాఠ్యాంశంగా పొందుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ అక్కల రమాదేవి, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి మ్యాడం రామకృష్ణ, చిన్ని నాగరాజు, సంఘం పట్టణ అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, సాయిబాబ, శ్యాం, రఘు, కృష్ణ, గోపాల్, శేఖర్, ఆంజనేయులు, పరశురాం, విశ్వనాథ్, శశిభూషణ్ ఉన్నారు.

పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా?



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

● ఎమ్మెల్యేను ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు

గద్వాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లుగా చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా? అభివృద్ధి కోసం పార్టీ మారానంటూ ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నాడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూర్ లక్ష్మన్ విమర్శించారు. ఆదివారం సరిత క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వ మాట్లాడారు. సెప్టెంబరు 17న ప్రజాపాలన దినోత్సవంలో ప్రొటోకాల్‌పై అధికారులను నిలదీస్తే ఎమ్మెల్యే ఎందుకు బుజాలు తడుముకోవాలని ప్రశ్నించారు. ఒకపార్టీ గుర్తుతో గెలిచి మరో పార్టీలో నివాసం ఉంటున్నాడని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉన్న ఆయన అభివృద్ధి కోసం ఎందుకు పాటుపడడంలేదని నిలదీశారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి ఆయనతో పాటు ఆయన అనుచరులు అభివృద్ధి చేందేందుకే వచ్చాడని ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేశాడని విమర్శించారు.

వలస నాయకులు, అలంపూర్ నాయకులు అని చెత్తమాటలు మాట్లాడే వారు ఏ ప్రాంత నాయకులు మోచేతి నీళ్లు తాగారో మర్చిపోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 90వేల మంది తొడకొట్టి సరితమ్మ నాయకత్వాన్ని బలపరిచారని గుర్తుచేశారు. దీనిని జీర్ణించుకోలేని మీరు బలహీన పర్చడానికి చేయని ప్రయత్నం లేదన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న ద్వంద్వ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్‌లో బొంద పెడతారని హెచ్చరించారు. సమావేశంలో గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, గోపాల్, బిల్డర్ రామక్రిష్ణ, అయ్యప్ప, రాముడు ఉన్నారు.

చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి

గట్టు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆదివారం గట్టులో చేనేత సహకార సంఘం ఆప్కో మాజీ డైరెక్టర్ దోమ వీరన్న ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, బోరుబండి జయరాములు, రాఘవేంద్ర, బుదరపు కృష్ణ, బుదరపు వెంకటేశ్, మంజునాథ్, శీరిపాల వీరేశ్, నర్సింహులు, చంద్రశేఖర్ సూర్యనారాయణబాబు, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



యాపదిన్నెలో ఆర్థిక సహాయం అందజేస్తున్న సభ్యులు

అయిజ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అయిజ మండల పరిధిలోని యాపదిన్నె గ్రామానికి చెందిన ఎల్లమ్మకు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. కుమ్మరి రవి నాలుగు నెలల క్రితం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన మృతితో ముగ్గురు పిల్లలు, భార్య జీవనానికి ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో, సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు అశోక్, సంజీవ్, వినోద్, బెంజిమెన్, ఆంజనేయులు, మైరాముడు, గోకారి, ప్రభాకర్ స్పందించారు. కుమ్మరి రవి స్వగ్రామం చేరుకొని భార్య కుమ్మరి ఎల్లమ్మకు రూ.33వేలు నగదు అందజేశారు.

ఘనంగా గురజాడ జయంతి

వడ్డేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత, కవి గురజాడ అప్పారావు జయంతిని ఆదివారం జూలేకల్‌లో యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురజాడ అప్పారావు రాసిన గేయం 'దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్న'.. అనే గేయం స్వాతంత్రోద్యమంలో ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు. అలాగే కన్యాశుల్కం నాటకం ఆనాటి సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను తొలగించిందన్నారు.

తిమ్మప్పస్వామికి పూజలు

మల్దకల్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తిమ్మప్పస్వామిని ఆదివారం గద్వాల జిల్లా మెడికల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వ్యక్తిపై దాడి

గద్వాల క్రైం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన వ్యక్తిపై కొందరు విచక్షణా రహితంగా దాడిచేశారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. డబుల్ బెడ్రూంలు తమకు ఇప్పించడం లేదని బీసీ కాలనీకి చెందిన వీరేశ్‌పై అదేకాలనీకి చెందిన కొందరు దాడి చేశారు. దీంతో బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. కాగా కేసు నమోదు కాకుండా కొందరు ఎస్ఐపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

వీధి కుక్కలను తరలించాలి

అయిజ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల బెడద రోజురోజుకూ అధికం అవుతోంది. ఈ మధ్య మరీ ఎక్కువగా ఉందంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయిజలో ఎక్కడ చూసినా కుక్కలే దర్శనమిస్తున్నా యి. ఆదివారం 17వ వీధిలో ఓ చిన్నారి కుక్కల గుంపునకు భయపడి ముందుకు వెళ్లకుండా నిలిచిపోయాడు. ఏదైనా ఘటన జరగకముందే కుక్కలను పట్టుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలి



క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాలఅర్బన్, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి పోటీల్లో క్రమశిక్షణతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సబ్ జూనియర్ కబడ్డీ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆయన మాట్లాడుతూ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డీకే స్నిగ్ధారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కోచ్‌లు, సీనియర్ల సలహాలు, సూచనలను తప్పకుండా పాటించి జట్టు విజయానికి దోహదపడాలన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాణించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

అనంతరం క్రీడాకారులకు పాలు, పండ్లు, గుడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కబడ్డీ నరసింహ, ట్రెజరర్ చందు, ఈసీ మెంబర్ జిమ్ పాషా, భగన్ సేవా సభ్యులు గంట పరేష్‌బాబు, కోచ్‌లు బుజ్జిబాబు, శివశంకర్, క్రీడాకారులు ఉన్నారు.

కస్తూర్బా విద్యార్థినులకు 400 ప్లేట్లు అందజేత



కస్తూర్బాలో విద్యార్థినులకు స్వీటు తినిపిస్తున్న నాయకులు

గట్టు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గట్టులో ఆదివారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల యువనాయకుడు గాజుల సంతోష్ ఆధ్వర్యంలో బాలికల కస్తూర్బా విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నాయకుడు రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థినులకు 400 ప్లేట్లు పంపిణీ చేశారు. విద్యార్థినులతో కేక్ కట్ చేయించారు. అనంతరం గట్టు ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్వో గోపిలత, రామకృష్ణారెడ్డి, గాజు ప్రాణేశ్, గోరంట్ల గోవిందు, హన్మంతురెడ్డి, సంఘం చంద్రశేఖర్, ఎండీ వాహబ్, తెలుగు తిమ్మప్ప హాజరయ్యారు.

ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు



దేవబండ వాగులో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

● బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అయిజ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణతో కలిసి దేవబండ గ్రామంలో పర్యటించారు. అనంతరం ఆ గ్రామానికి వెళ్లటానికి వాగుపై వంతెన లేకపోవటంపై నిరసన వ్యక్తం చేశారు. వర్షాలు వస్తే దేవబండ, అయిజ పట్టణం మధ్యన ఉన్న పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. వంతెన లేని కారణంగా గ్రామ ప్రజలకు ఇతర గ్రామస్థులతో సంబంధాలు తెగిపోతున్నాయని తెలియజేశారు. ఎలాంటి అత్యవసరం ఉన్న గ్రామంలోనే ఉండి పోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ గ్రామానికి వెళ్ళేందుకు ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మించలేదన్నారు.

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలితే అదేమార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తోందని విమర్శించారు. ఈ వాగుపై వంతెన నిర్మించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, లక్ష్మణ్‌గౌడు, నర్సింహులు, లక్ష్మచారి, శంకరన్నలు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు



నవరాత్రి ఉత్సవాల బ్రోచర్లు విడుదల చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

గద్వాల టౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి విజయదశమి వరకు నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం పట్టణంలోని పలుఆలయాలు ముస్తాబయ్యాయి. ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబరు 2వ వరకు తొమ్మిదిరోజుల పాటు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం అమ్మవారు కొలువైన ప్రధాన ఆలయాలైన వాసవీ శ్రీకన్యకాపరమేశ్వరి, శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర ఆలయం, అంబాభవాని దేవి ఆలయం, అన్నపూర్ణదేవి ఆలయం, కాళికాదేవి ఆలయం, భక్త మార్కండేయ స్వామి ఆలయం, పాండురంగ శివాలయం, తాయమ్మ దేవి ఆలయాల్లో అమ్మవారి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రధానంగా స్థానిక వాసవీ శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు సిద్ధమైన ఆర్యవైశ్యులు ఆదివారం ఉత్సవాల బ్రోచర్లను విడుదల చేశారు. స్థానిక రామాలయం వద్ద నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు వేడుకలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపం ఏర్పాట్లు చేశారు.

వీటితో పాటు కులసంఘాల ఆధ్వర్యంలోనూ ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



ర్యాలంపాడులో మొక్కలు నాటుతున్న సుదర్శన్ రెడ్డి

● మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ధరూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గద్వాల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రాజెక్టు ద్వారా వేలాది ఎకరాలకు సా గు నీరు అందించిన ఘనత ఎమ్మెల్యేదేనని కొనియాడారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ర్యాలంపాడు సమీపంలో వేంకటేశ్వరస్వామికి మాజీ వైస్ ఎంపీపీ ప్రజలతో కలిసి నూటఒక్క టెంకాయలు స్వామికి సమర్పించి పూజలు చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు చిట్టెం పురుషోత్తంరెడ్డి, తిమ్మారెడ్డి, అంపన్న, బండ్ల విజయసింహారెడ్డి, నర్సింహులుగౌడ్, రంగన్నగౌడ్, రంగారెడ్డి, వెంకట్రాంరెడ్డి, రాముడు, బాలు, దౌలన్న, శ్రీనివాస్‌రెడ్డి, బతుకన్న, రాజు, అశోక్, గ్రామస్థులు ఉన్నారు.

● మండల ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో ధరూరు ప్రభుత్వ దవాఖానాలో రోగులకు నాయకులు డీఆర్ విజయ్‌కుమార్ ఆదివారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సింలు, రఘువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, డీవై రామన్న, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.